క్లుప్తంగా

మహాలక్ష్మీ వార్షికోత్సవం



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

కుభీర్: మండల కేంద్రంలో మహాలక్ష్మీ మందిరం వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏటా సంక్రాంతి సందర్భంగా చేపట్టే కార్యక్రమంలో ఉదయం హారతి, శోభాయాత్ర, అన్నదానం నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గణేశ్, యాదవ సంఘం అధ్యక్షుడు ఉప్పు దత్తాత్రి, శివరాం, శంకర్, మల్లేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సాయం

ఖానాపూర్: పట్టణానికి చెందిన ఆకుల వెంకటేశ్ భార్య జ్యోతి ఇటీవల అనారోగ్యంతో నిజామాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో సోమవారం బాధిత కుటుంబానికి జైజవాన్ జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. బుగ్గారం లింగన్న, బీసీ రాజన్న, రాపెల్లి రవీందర్, రాజశేఖర్, ఎల్లయ్య, నరేందర్, మహేందర్, అరుణ్, దినేశ్ ఉన్నారు.

‘రైతుబంధు సాయంపై పెత్తనం సరికాదు’

ఖానాపూర్: ప్రభుత్వం పెట్టుబడి కోసం అందిస్తున్న రైతుబంధు డబ్బులపై బ్యాంకు అధికారులు రుణం పేరిట కోతలు విధిస్తూ పెత్తనం చేయడం సరికాదని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమవడంతో పాత అప్పుల పేరుతో ఖాతాను ఫ్రీజ్ చేసి అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సరి కాదని పేర్కొన్నారు.

రైతు కుటుంబానికి చేయూత

లక్ష్మణచాంద: సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన పుల్లాయి నారాయణ ఇటీవల మృతి చెందాడు. నారాయణ జిల్లా కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో సభ్యుడు. రైతు మృతి చెందిన విషయం తెలుసుకున్న సిబ్బంది సోమవారం తక్షణ సాయం కింద నారాయణ కుటుంబానికి రూ.10 వేలను అందజేశారు. మిగతా రూ.40 వేలను రైతు లోన్ తీసుకున్న అకౌంట్‌లో జమ చేస్తామని బ్యాంక్ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగయ్య, ఉపసర్పంచ్ స్వామి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దొడ్ల నర్సయ్య, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

కడెం: సీఎం కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మండలకేంద్రంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. తహసీల్దార్ గజానన్, ఎంపీడీవో లింబాద్రి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్, సతీశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్‌లు అనూష, గంగన్న ఉన్నారు.

మొక్కలు నాటిన శ్యాంనాయక్

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన హెర్బల్ గార్డెన్‌లో సోమవారం టీజీఓ జిల్లా అధ్యక్షుడు శ్యాంనాయక్ పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం గార్డెన్ ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన సూపరింటెండెంట్ వంశీమాధవ్‌ను అభినందించారు. అంతకుముందు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన వాచ్‌మెన్ రామును పరామర్శించారు. కార్యక్రమంలో శోభన్, డాక్టర్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

శబరికి తరలిన స్వాములు

ఖానాపూర్: పట్టణానికి చెందిన పలువురు అయ్యప్పదీక్షాపరులు, భక్తులు సోమవారం 50 మందికి పైగా ఇరుముడులతో శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. ఆలయ గురుస్వామి పిసుపాటి పాపారావు ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప ఆలయంలో పూజల అనంతరం ఇరుముడులు కట్టి శబరిమలైకు సాగనంపారు.

నూతన కార్యవర్గం

నర్సాపూర్(జి): మండలకేంద్రంలో గురడి రెడ్డి కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సాపూర్(జి) అధ్యక్షుడిగా అర్గుమీది నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కె.రాజేశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా కె.సంజీవ్‌రెడ్డి, కోశాధికారిగా కట్కం భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు 15 మంది సభ్యులుగా ఎన్నుకున్నారు.

‘కంటివెలుగు’కు ఆహ్వానం

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని రైతువేదికలో ఈనెల 18న నిర్వహించే కంటివెలుగు ప్రారంభోత్సవానికి రావాలని కోరుతూ వైద్య సిబ్బంది ఎంపీపీ అడ్వాల పద్మకు ఆహ్వానం అందజేశారు. సోమవారం పీహెచ్‌సీ వైద్యుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఎంపీపీతోపాటు జెడ్పీటీసీ రాజేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లకు స్వయంగా ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఎంపీడీవో మోహన్, వైద్యురాలు వైష్ణవి, సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

ఖానాపూర్/ముధోల్/లోకేశ్వరం/భైంసాటౌన్: జిల్లావ్యాప్తంగా పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం సంక్రాంతి, సోమవారం కనుమ జరుపుకున్నారు. పలువురు మహిళలు పండుగ సందర్భంగా అందమైన ముగ్గులు వేసి ఇళ్లను అలంకరించారు. అందులో గొబ్బెమ్మలు ఉంచారు. కనుమ రోజు రైతులు పాడి పశువులకు పూజలు చేశారు. గ్రామాల్లో యువకులు గాలిపటాలు ఎగురవేయగా.. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిన్నారుల తలపై బుడబుక్కలు(భోగిపండ్లు) పోసి సంబురం తీర్చుకున్నారు. మహిళలు ఒకరికొకరు నోములు ఇచ్చిపుచ్చుకున్నారు.

భైంసారూరల్: మండలంలోని లింగా, వాటోలి, మహాగాం, సిద్దూర్, వానల్‌పాడ్, ఇలేగాం, దేగాం, వాలేగాం, కామోల్, కుంసర, మాటేగాం, తిమ్మాపూర్ గ్రామాల్లో పండుగ ఘనంగా నిర్వహించారు.

కుంటాల: కుంటాలలోని చెరువు వద్ద మహిళలు చామంతి పూజ సామూహికంగా నిర్వహించారు. శ్రీ కృష్ణాలయంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆలయ కమిటీ సభ్యులు బహుమతులు ప్రదానం చేశారు.

తానూరు: మండలంలోని భోసి శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు డాక్టర్ నాగేశ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. సర్పంచ్ ఆనంద్, డాక్టర్ నిఖిల్, వీడీసీ అధ్యక్షుడు ఉత్త బాలేరావ్, ప్రధానోపాధ్యాయులు దత్తాత్రి, కిష్టయ్య, నర్సింలు పాల్గొన్నారు.



లోకేశ్వరంలో నోము అందిస్తున్న మహిళ



ముధోల్‌లో గాలిపటాలతో చిన్నారులు



కుంటాలలో చెరువు వద్ద పూజలు



భైంసాలో నోములు ఇచ్చుకుంటున్న మహిళలు



తానూరు: భోసి పాఠశాలలో ఇస్తున్న బహుమతి



ఖానాపూర్: గాలిపటాల దుకాణం వద్ద సందడి




భైంసాలో పూజలు చేస్తున్న మహిళలు

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	40
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	50
ఉల్లిగడ్డ	25
ఆలుగడ్డ	30

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : వీరసింహారెడ్డి
నారాయణ : వారసుడు
వెంకటేష్ : వాల్తేరు వీరయ్య

పచ్చ బంగారానికి దుంపతెగులు

- అధిక వర్షాలతో పసుపు పంటకు సోకిన వైనం
- జిల్లాలో 10 వేల ఎకరాల్లో నష్టం
- ఆందోళనలో పసుపు రైతులు



లోకేశ్వరం మండలం ధర్మోర గ్రామానికి చెందిన ఈయన పేరు మంద లింగన్న. తనకున్న దాంట్లో ఎకరం భూమిలో రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టి పసుపు పంట సాగు చేశాడు. అధిక వర్షాలతో దుంపకుళ్లు తెగులు సోకి అరఎకరంలో పంటకు తీవ్ర నష్టం జరిగింది. సస్యరక్షణ చర్యలు పాటించినప్పటికీ దుంపతెగులు అదుపులోకి రాలేదు. దీంతో ఏం చేయాలో తోచడం లేదని అన్నదాత వాపోతున్నాడు. జిల్లాలోని పసుపు రైతులందరిదీ ఇదే పరిస్థితి.



లోకేశ్వరంలో దుంపకుళ్లు తెగులు సోకిన పసుపు పంట

లోకేశ్వరం: జిల్లాలో పసుపును ఇంటి పంటగా భావించి ప్రతి రైతు కొంత విస్తీర్ణంలో సాగు చేస్తుంటారు. ఇప్పటికే మద్దతు ధర లేక ఇబ్బంది పడుతున్న అన్నదాతలకు తెగుళ్లతో మరింత నష్టం జరిగే అవకాశం ఉంది. ఈసారి పంటకు దుంపపుచ్చు, కుళ్లుతెగులు సోకింది. దీంతో మొక్కలు పసుపు రంగులోకి మారి ఎండిపోతున్నాయి. మొలక దశ దాటిన తర్వాత అధిక వర్షాలు కురువడంతో పంటను తెగుళ్లు ఆశిస్తున్నాయి. దీంతో పెట్టిన పెట్టుబడైనా వస్తుందా.. రాదా అనే సందిగ్ధంలో పసుపు రైతు కొట్టుమిట్టాడుతున్నాడు.

జిల్లాలో 25 వేల ఎకరాల్లో సాగు..

జిల్లాలో సుమారు 25 వేల ఎకరాల్లో పసుపు పంట సాగు చేశారు. మామడ, సారంగపూర్, సోన్, లోకేశ్వరం, నిర్మల్, దిలావర్‌పూర్ మండలాల్లో అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. ఎనిమిది నెలల పంట కావడంతో పసుపు విత్తిన తర్వాత జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో భూమిలో తేమ శాతం పెరిగి మొలకలకు తెగుళ్లు సోకింది.

జాగ్రత్తలు తీసుకోవాలి

పసుపు విత్తినప్పటి నుంచి భారీవర్షాలు కురువడంతో భూమిలో తేమశాతం పెరిగి పంటపై తీవ్ర ప్రభావం చూపాయి. నీరు నిలిచి పంటకు దుంపకుళ్లు తెగులు సోకింది. తెగులు నివారణకు రైతులు ఎకరంలో ఫోర్‌జీ గుళికలను 10 కేజీల చొప్పున చల్లాలి. రైతులు సమీపంలోని అధికారులను సంప్రదించాలి.

– శ్యాంరావు, జిల్లా ఉద్యానవన అధికారి

ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడి..

ఎకరంలో పసుపు సాగుకు రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు పెట్టుబడులు అవుతాయి. బాగా పండితే 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. రెండేళ్లుగా పసుపు పంటలో దిగుబడులు తగ్గడంతోపాటు ప్రభుత్వం నుంచి రైతులకు సరిపడ ప్రోత్సాహం కరువైంది.

దుంప మురిగిపోయి, ఆకులు ఎండిపోయి

కొన్ని చోట్ల పసుపు పంట ఆకులు పచ్చగా ఉండి, భూమిలో దుంపకు పుచ్చు సోకితే మరికొన్ని ప్రాంతాల్లో ఆకులు ఎండిపోయి, భూమిలో దుంప మురిగిపోయింది. దీంతో లోపల దుంప(పసుపు కొమ్ములు) ఊరకుండా మొక్కను చేతితో పీకితే తేలికగా భూమిలోంచి బయటకు వస్తోంది. దీంతో ఈసారి కనీస దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

రెండెకరాల్లో సాగు చేశా



నేను రెండెకరాల్లో పసుపు పంట సాగు చేశా. వర్షాలతో భూమిలో నీరు నిలిచి, పంట ను తెగుళ్లు సోకాయి. దీంతో దిగుబడి సగానికి పడిపోతుందేమో అనిపిస్తుంది. ఈసారి పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

– సంజీవ్‌రెడ్డి,ధర్మోర

వర్షాలు దెబ్బతీశాయి



నెల రోజుల పాటు కురిసిన వర్షాలు పసుపు పంటను దెబ్బతీశాయి. నీరు బయటకు వెళ్లక చేనులోనే రోజుల తరబడి నిలవడంతో దుంపకుళ్లు సోకింది. ఈసారి మాలాంటి రైతులకు నష్టం తప్పేలా లేదు.

– గన్ను నర్సారెడ్డి, పుస్పూర్

పదివేల ఎకరాలకు తెగులు

జిల్లాలో దాదాపు 10 వేల ఎకరాల్లో దుంపకుళ్లు సోకినట్లు తెలుస్తోంది. గతేడాది ఎకరాకు 40 డ్రమ్ముల (25 క్వింటాళ్లు) పసుపు దిగుబడి వస్తే ఈఏడాది కనీసం 20 డ్రమ్ములు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

యువజనోత్సవాలు జయప్రదం చేయాలి

ఖానాపూర్: వివేకానంద జయంతితోపాటు 23న జరిగే సుభాశ్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకుని బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ యువజన ఉత్సవాలు జయప్రదం చేయాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, పట్టణాధ్యక్షుడు మనోజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని విశ్రాంతి భవనం ఆవరణలో యువజనోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండలంలోని మస్కాపూర్ గ్రామంలోని ఎల్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 19,20 తేదీల్లో కబడ్డీ టోర్నమెంట్ ఉంటుందన్నారు. ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.5వేలతో పాటు విజేతలకు బహుమతులు, షీల్డులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సల్కం సాయికృష్ణ, శేఖర్, ప్రశాంత్, సాయి, కృష్ణ, కార్తీక్, మురళి, మహేశ్, తదితరులు ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

విజేతలకు బహుమతులు ప్రదానం

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో నక్కల వంశీరెడ్డి, గడ్డం రాజవ్వ, బిజ్జూర్ భోజవ్వ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగిశాయి. ఈసందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీరామ్ జట్టుకు రూ.11వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన మణికంఠ జట్టుకు రూ.5వేలు, తృతీయ స్థానంలో నిలిచిన ఫ్రెండ్స్ జట్టుకు రూ.2500 అందించారు. నిర్వాహకులు ముత్యం రెడ్డి, రాంకుమార్, సాయారెడ్డి, ఈశ్వర్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

తానూరు: మండలంలోని ఎల్వి గ్రామంలో స్వామి వివేకానందుడి జయంతి నేపథ్యంలో ప్రారంభించిన ఖోఖో, వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఖోఖోలో ముధోల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో, ముధోల్ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో ఝరి(బి)తండా, ద్వితీయ స్థానంలో ఎల్వి నిలిచింది. ఖోఖో క్రీడాకారులకు సీనియర్ జర్నలిస్ట్ వై.చిన్నారెడ్డి ప్రథమ బహుమతి రూ.5వేలు అందించగా వాలీబాల్ క్రీడాకారులకు ఆత్మ చైర్మన్ పోతారెడ్డి రూ.5 వేలు అందించారు. గంగాధర్‌పటేల్, యోగేశ్, బీజేపీ మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, గణేశ్, కైలాస్, శివా, నాగేశ్‌రెడ్డి, సాయినాథ్, ధనుశ్ పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని దొనెల్లి గ్రామంలో నిర్వహించిన ఎలెవన్ స్టార్ క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ప్రథమ స్థానంలో అప్పారావుపేట, ద్వితీయస్థానంలో దొనెల్లి జట్లు నిలిచాయి. ఈసందర్భంగా నియోజకవర్గ బీజేపీ నాయకులు రామారావు పటేల్ విజేతలకు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆప్క గజ్జారాంయాదవ్, దొనెల్లి సర్పంచ్ హైమద్, వైస్ ఎంపీపీ మానిక, గౌస్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.



భైంసారూరల్: బహుమతి ఇస్తున్న నిర్వాహకులు

గ్రామాల్లో క్రీడా పోటీలు ప్రారంభం

కుంటాల: మండలంలోని దొనెల్లి పంచాయతీ పరిధిలోని దొనెల్లి తండాలో తపస్వీ రామారావు మహారాజ్ పేరిట కబడ్డీ పోటీలను సోమవారం బీఆర్ఎస్ నాయకుడు జీవీ.రమణరావు ప్రారంభించారు. ఓలా గ్రామంలో ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, లింబా(కె) గ్రామంలో సర్పంచ్ ఆనంద్‌రావుపటేల్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఓల సర్పంచ్ ఫాతిమా, ఏపీఓ నవీన్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి గ్రామంలో యంగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ పోటీలను ఎస్సై పాకాల గీత ప్రారంభించారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ.ఏడు వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ.నాలుగు వేలతోపాటు ట్రోఫీలు అందిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై గీత

‘కంటివెలుగు’ సద్వినియోగం చేసుకోవాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: పట్టణంలోని ఒకటో వార్డు బస్తీ దవాఖానాలో ఈనెల 18న ప్రారంభించే కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు కరపత్రాలను అందించి కార్యక్రమం ప్రారంభానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కావలి సంతోశ్, కమిషనర్ రత్నాకర్‌రావు, శ్రావణ్, మెహరాజ్, త్రివేందర్, నగేశ్ తదితరులు ఉన్నారు.

సారంగపూర్: కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా చేపట్టే పరీక్షల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 18న సారంగపూర్ ఆలూరు, 30న లక్ష్మీపూర్, 31న నేతాజీనగర్, ఫిబ్రవరి 1న ప్రతాప్‌నగర్, 3న ధని, 9న అడెల్లి, 14న అడెల్లి తండా, సాయినగర్, 15న నాగాపూర్, 16న రాయికానగర్, రాజరాజేశ్వర తండా, అడెల్లి తండా, 17న దేవితండా, బోరిగాం, 20న రవీంద్రనగర్, చర్చితండా, 22న కౌట్ల(బి), మార్చి 3న గోపాల్‌పేట్, 14న సోనాపూర్, 15న గోపాల్‌పేట్‌తండా, 16న స్వర్ణ, 23న బీరవెల్లి, 29న జౌళి, ఏప్రిల్ 7న నారాయణపూర్, 11న లింగాపూర్ తండా, 12న మలక్‌చించోలి, 13న లింగాపూర్, 14న ఇప్పచెలిమ, 18న ఆదివాసీగూడ, అంతుల్వాయి, రాంసింగ్‌తండా, 24న యాకర్‌పెల్లి, 25న కుప్టి, కంకెట, 27న పాట్య, 28న బోరింగ్‌తండా, లక్ష్మీనగర్, 30న బంద్రేవుతండా, మే1న సేవానగర్, 2న మహవీర్‌తండా, 3న దుర్గానగర్, ప్యారమూర్, 4న చించోలి(బి), 8న దుప్యాతండా, 10న సిర్పెల్లి, తాంద్ర(జి), 18న వైకుంఠాపూర్, 24న వంజర్, జూన్16న పెండల్‌దరి, 20న జామ్, 27న హనుమాన్‌తండాల్లో కంటివెలుగు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోశ్‌రెడ్డి, ఎంపీడీఓ సరోజ, సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ ముత్యం, వైద్యాధికారి సుభాశ్, వైద్యసిబ్బంది కృష్ణమోహన్ గౌడ్, కిరణ్, రాజేందర్, తదితరులు ఉన్నారు.

ఏర్పాట్లు పూర్తి

ముధోల్: మండల కేంద్రంలో ఈనెల 18న బుధవారం నిర్వహించే రెండోవిడత కంటివెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో సురేశ్ బాబు సోమవారం తెలిపారు. కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు.

లోకేశ్వరం: మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో ఈనెల 18 నుంచి కంటివెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సరిత ఓ ప్రకటనలో తెలిపారు. భాగాపూర్‌లో ఈనెల 18 నుంచి 20వరకు, సేవాలాల్‌తండాలో 23 నుంచి 24 వరకు, లక్ష్మీనగర్ తండాలో 25న, జోహర్‌పూర్‌లో 27నుంచి 30వ తేదీ వరకు, వాస్తాపూర్‌లో 31న, నర్సింహనగర్‌లో ఫిబ్రవరి 1న, బాలాజీతండాలో 2న, దుర్గానగర్‌తండాలో 3న, రాజేశ్‌తండాలో 6న, బామ్ని(కె)లో 7 నుంచి10 వరకు, వట్టోలిలో 13 నుంచి16 వరకు, అర్లి-గాడిసెరాలో 17నుంచి 23 వరకు, పంచగుడిలో 24 నుంచి 28 వరకు, మొహాళలో మార్చి1 నుంచి 2 వరకు, ధర్మోరలో 3 నుంచి 10వరకు, నగర్‌లో 13 నుంచి 19 వరకు, నగర్‌తండాలో 20న, కన్కపూర్‌లో 21 నుంచి 29 వరకు, అబ్దుల్లాపూర్‌లో 31 నుంచి ఏప్రిల్ 12 వరకు, పిప్రిలో 13 నుంచి 24 వరకు, రాయపూర్‌కాండ్లీలో 25 నుంచి మే4 వరకు, గడ్‌చాందలో 5నుంచి17 వరకు, పుస్పూర్‌లో 18 నుంచి జూన్1 వరకు, లోకేశ్వరంలో 2 నుంచి 20 వరకు, అలాగే నర్సాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని బిలోలిలో 18 నుంచి 23వరకు, హత్‌గాంలో 24 నుంచి29 వరకు, పోట్‌పల్లిలో 30న కిష్టాపూర్‌లో ఫిబ్రవరి 3 నుంచి ఏడు వరకు, మన్మద్‌లో ఎనిమిది నుంచి 20 వరకు, పోట్‌పల్లి(బి)లో 21 నుంచి 23 వరకు, ఎడ్డూర్‌లో 24 నుంచి 27వరకు, రాజూరలో 28 నుంచి మార్చి16 వరకు, సాత్‌గాంలో 17 నుంచి 21 వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.



ఎమ్మెల్యేకు కరపత్రాలు అందిస్తున్న నాయకులు



ముధోల్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

ఎఫ్‌సీఐ సభ్యుడికి సన్మానం

నర్సాపూర్(జి): కేంద్ర ప్రభుత్వ భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సభ్యుడిగా ఇటీవల నియమితుడైన సమత సుదర్శన్‌ను గొల్లమాడలో నాయకులు, గ్రామస్తులు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్న మహేశ్, రాజేశ్వర్, భాస్కర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎఫ్‌సీఐ బోర్డు సభ్యుడిగా ఎన్నికైన సమత సుదర్శన్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. దేవత్ పోశెట్టి, సాయిలు, గంగన్న ఉన్నారు.

కుంటాల: మండలంలోని అర్లి(కె) గ్రామంలోని వెంకటసాయి రైస్‌మిల్లులో కేంద్ర ప్రభుత్వ భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సభ్యుడిగా ఇటీవల నియమితులైన సమత సుదర్శన్‌ను సోమవారం డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్ శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వానల్‌పాడ్ మాజీ సర్పంచ్ గౌర శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపూర్: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు నందిరామయ్యను సోమవారం త న నివాసంలో వివిధ పార్టీల నాయకులు ప రామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు .నారాయణ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జగన్, గంగన్న ఉన్నారు.